

2లో

**టీడీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 29 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 280

# అంగరంగ వైభవంగా కార్తీక కోటి దీపోత్సవం



- శివన్నామస్మరణతో మార్మోగిన టిటిడి కళ్యాణ మండపం
- అనుగ్రహ భాషణం చేసిన శైవ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, విహెచ్పి నేత యక్కలి రాఘవులు



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 28): మార్కాపురం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో గురువారం రాత్రి కార్తీక కోటి దీపోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తాళ్లాయపాలెం శైవ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ స్వామి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలుని హరిహరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివ స్వామి మాట్లాడుతూ కార్తీక మాసంలో శివన్నామ స్మరణ, దీపం వెలిగించి పూజలు చేయడం చాలా గొప్ప కార్యక్రమాలు అన్నారు. రెండు కోట్ల మూడు లక్షల దీపాలు వెలిగించి మార్కాపురం వాసులు పుణ్యం కట్టుకున్నారని వ్యాఖ్యానించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు కదలి రావాలని, ఇందుకోసందైవ నామ స్మరణ నిత్యం చేయాలని స్వామీజీ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మనందరం కూడా దైవానుగ్రహంతో మంచి ఆలోచన చేయాలని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు యక్కలి రాఘవులు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం ప్రతి వ్యక్తి చత్రపతి శివాజీ లా పనిచేయాలని, వచ్చే జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావానికి ప్రతి ఇంటి 2లో

## తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధి



- మాస్టర్ ప్లాన్ కు అవసరమయ్యే నివేదికలు ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ

(అగ్ని ప్రతినిధి, నంద్యాల) తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడి జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం మహా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు 2లో

### నిరుద్యోగులకు ఉపాధి కల్పనే
## జాబ్ మేళా లక్ష్యం



- ఎమ్మెల్యే కందుల,, మాగుంట రాఘవరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 28): స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ లో మాగుంట రాఘవరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, మాగుంట రాఘవ రెడ్డి లు కలిసి 2లో

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

మొదటి పేజి తరువాయి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్28): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ అణిచివేతపై పోరాడి, కుల వ్యవస్థను, దురాచారాలను, మూఢనమ్మకాలను దూరం చేసిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎరిక్షన్ బాబు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ నడవాలని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కార్తీక కోటి దీపోత్సవం

మొదటి పేజి తరువాయి

నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, బిజెపి నాయకులు పీ వి కృష్ణారావు, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి చిన్న వీరా రావు,హిందూ ధార్మిక సంఘాల నాయకులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, దేవిశెట్టి చంద్రశేఖర్, రత్నాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన కోటి దీపోత్సవం...

స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో కార్తీక కోటి దీపోత్సవం కోసం నిర్వాహకులు రెండు కోట్ల మూడు లక్షల వత్తులను ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నుండి విశ్వహిందూ పరిషత్, పలు ధార్మిక సంఘాల ప్రతినిధులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రాత్రి 8.30 గంటలకు శైవ పీఠాధిపతి శివ స్వామి మంత్రోశ్చరణలతో కార్తీక దీపాలు వెలిగించారు.దీంతో ఆప్రాంతమంతా దేదీప్యమానంగా వెలుగొందింది. కార్తిక మాస శోభ కన్నులారా కాంచిన భక్తులు జయ జయ ద్వానాలు చేశారు.

## తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని, గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ, పర్యాటక, ఆర్ అండ్ బీ మంత్రుల కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలని దేవాదాయ, అటవీ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు సంవత్సరాలలో శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల క్షేత్ర తరహాలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందు పరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల నిషేధిత భూములు సంబంధిత వివరాలతో నివేదికలు అందజేయాలని డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుండి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను అందజేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి గతంలో మంత్రుల కమిటీ సూచించిన అంశాలు, తయారు చేసిన నివేదికలను కూడా అందచేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5 కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ సంబంధించిన పనులు కూడా మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందు పరుస్తామని కలెక్టర్ తెలిపారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పనే జాబ్ మేళా లక్ష్యం

మొదటి పేజి తరువాయి


ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో సుమారుగా 100 కంపెనీలు పాల్గొన్నాయి. వేల సంఖ్యలో విద్యార్థులు ఈ మెగా జాబ్ మేళా కు విచ్చేసి ఇంటర్వ్యూలకుహాజరై నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో జాబ్ మేళా నిర్వహించడం సంతోష దాయకమని దీని ద్వారా వేల సంఖ్యలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఎన్జీవో నేతలు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 28): మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ ను, ఎన్జీవో నేతలు గురువారం మర్యాద పూర్వకంగా కమీషనర్ కార్యాలయం లో కలిశారు. కమీషనర్ ను కలసిన వారిలో మార్కాపురం జేఏసీ చైర్మన్ తాలూకా యూనిట్ అధ్యక్షులు డాక్టర్ బి.వి.శ్రీనివాస శాస్త్రి ,రాష్ట్ర కౌన్సిలర్ నాగేంద్ర రెడ్డి, కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్, కోశాధికారి రవి కిరణ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తో సచివాలయ ఉద్యోగుల పరిస్థితుల గురించి వారి దృష్టికి తీసుకొని రావడం జరిగినది. కమీషనర్ మేనేజర్ శ్రీనివాసన్ లు ఉద్యోగుల విషయములోఎప్పుడు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి మేము ఉంటామని, మీ సంఘం సూచనలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని కలసిన నేతలకు తెలిపారు. కమిషనర్ గా వచ్చినందుకు ముందుగా ఉద్యోగ నేతలు పుష్ప గుచ్ఛంతో కమీషనర్ ను అభినందించారు.

## జిల్లా వి ఆర్ ఏ ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 28): జిల్లా వి ఆర్ ఏ ల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ లో మార్కాపురం డివిజన్ నుండి నాలి లక్ష్మయ్య ను జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ వి ఆర్ ఏ లు అభినందనలు తెలిపారు. ఈ కమిటీ లో మార్కాపురం డివిజన్ నుండి నాలి లక్ష్మయ్య ఎం.బ్రహ్మయ్య వి.రాజేష్, పీ.జాయిసన్ అభినందించడం జరిగింది. తదుపరి నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ వి ఆర్ ఏ లు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే జరిమానా



### - మున్సిపల్ కమిషనర్ వెంకట దాస్


అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్28): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయుట నిషేధించినట్లు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ డి వెంకట దాస్ తెలిపారు. అలా కాకుండా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేసిన వారికి 50 రూపాయలు, మూత్ర విసర్జన చేసిన వారికి 30 రూపాయలు, జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయులు పూలే



అగ్నిన్యూస్,ఒంగోలు(నవంబర్28): మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఉదయం ఒంగోలు నగరంలోని నూతన కూరగాయల మార్కెట్ వద్ద గల మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత, వివిధ బిసి సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ సామాజిక వివక్షతకు, అసమానతలకు వ్యతిరేకంగా 200 సంవత్సరాల క్రితమే పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతి బా పూలే అని అన్నారు.సమాజంలో అన్నీ వర్గాలు సమ భాగంగా, సమానంగా ఉన్నప్పుడే సమాజం కూడా గౌరవప్రదంగా, అభివృద్ధి పథంలో వుంటుందన్న ఆలోచనతో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతి బాపూలే అని అన్నారు. ఆనాడు శూద్రులు, మహిళలు విద్యకు దూరంగా వున్నారని గ్రహించి సమాజం విద్యతోనే అబివృద్ధి సాధ్యమౌతుందని విశ్వసించి మహిళా విద్యకు కృషి చేసి దేశంలో సామాజిక చైతన్యానికి నాంధి పలికారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మాకు గురువు, మాకు చైతన్య స్ఫూర్తి అని డా. బి. ఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. వారిని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరిగే రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## టూరిజం అభివృద్ధికి సహకరించండి



- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సైదా

అగ్నిన్యూస్, ఒంగోలు (నవంబర్28): ఏపీ టూరిజం కార్పొరేషన్ కార్యాలయంలో ఏపిటిడిసి చైర్మన్ నూకసాని బాలాజీ నీ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా, జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి జిల్లాలో టూరిజం అభివృద్ధికి సహకరించాలని కోరారు.తమ కార్పొరేషన్ ద్వారా కొత్తపట్నం బీచ్, భైరవకోన, చంద వరం బౌద్ధా రామ క్షేత్రం, పొదిలి లక్ష్మీనరసింహస్వామి కొండ, నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయంతో పాటు జిల్లాలో పార్కుల నిర్మాణం, కాటేజీల నిర్మాణం, టూరిజం అభివృద్ధికి పాటుపడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా నూకసాని బాలాజీ నీ దుశ్యాలువా తో పూల బొకే తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి, గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాల పార్టీ సమన్వయకర్తలు బి. ఆర్ .గౌస్,పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకట కృష్ణారెడ్డి, పగడాల రంగస్వామి, దేవరపల్లి సుబ్బారెడ్డి, మెడబలిమి వెంకటేశ్వరరావు, బొడ్డు సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు, సుధీర్, గోపి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 28): పట్టణం లోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తనిఖీ చేశారు.ఎరువులు, విత్తనాల దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన యం.ఆర్.పీ ధరలకు మాత్రమే ఎరువులను అమ్మాలని, స్టాక్ బోర్డ్ ప్రదర్శించాలని, రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలియజేసారు. రైతులకు అమ్మకాలు జరిపిన వాటికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి మేరకు అనుమతి పత్రాలు ఉన్నటువంటి బయో మందులనే అమ్మాలని తెలియజేసారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అమ్మకాలు జరిపిన రిజిస్టర్ లు, స్టాక్ బోర్డులను సక్రమంగా నిర్వహించకపోయిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్28)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి కె. శ్యాంబాబు గిద్దలూరు లోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖి చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుకున్న వసతులను పరిశీలించారు. విచారణ ఖైదీలకు న్యాయవాది ఉన్నారా,లేరా అని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ గా లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజేస్తామన్నారు. అందుకు సంబంధించి సంబంధిత న్యాయ సేవాధికార సంస్థ కు జైలు అధికారుల ద్వారా అర్జీ పెట్టుకోవచ్చు అన్నారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని, క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలు అవుతాయని హితవు పలికారు.బెయిల్ కోసం అప్లికేషన్ పెట్టుకోవచ్చు అన్నారు. ఉచిత న్యాయ సహాయము, బెయిల్స్, న్యాయ సేవాధికార సంస్థల చట్టం గురించి విచారణ ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరెండేంట్ యూ. లింగారెడ్డి ,సబ్ జైల్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధ నరావు మరియు విచారణ ఖైదీలు ఉన్నారు.

## సాయి సత్సంగం మందిరం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ




అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 28): సాయి నగర్ జవహర్ నగర్ కాలనీ మార్కాపురం వారిచే ప్రతి నెలా జరిగే సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారంరోజున పూజ్య గురుదేవులు ఆర్ రామచంద్ర రావు ఆదేశానుసారము చలికాలంలో బీదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా బీదలకు అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర సభ్యులు పాల్గొని సాయినాధుని సేవా నిరతిని గూర్చి వివరించారు.

## బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్28): భారత సాంఘిక విప్లవ పితామహుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎర్రగొండపాలెం మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నాడు వెనుకబడిన వర్గాల వారికి విద్య నేర్పి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను నేడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని ,కేంద్రంలో బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించిన ఏకైక పార్టీ బిజెపి అని బీసీల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అన్నారు. ఎర్రగొండపాలెం లో బీసీల అభివృద్ధి శూన్యమని బీసీలను అన్ని విధాలుగా అనచి వేస్తున్నారని, ఎర్రగొండపాలెం లో బీసీలకు బీసీ భవన్ కావాలని కొన్ని సంవత్సరాలుగా బీసీలు అడుగుతున్న ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేలు గానీ జిల్లా అధికారులు కానీ పట్టించుకోవడంలేదని,అలాగే ఎర్రగొండపాలెం లో బీసీ హాస్టల్ ఇప్పటికీ అద్దె భవనాలలోలలో కొనసాగుతున్నాయని, బీసీ హాస్టల్స్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని బీసీ ప్రజలు కోరుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఎర్రగొండపాలెం మండలంలోని బీసీల సమస్యలను బిజెపి నాయకులు పై అధికారుల దృష్టికి త్వరలో తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి , బాధరయ్య గౌడ్, రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్,చేతివృత్తుల స్టేట్ నెంబర్ నాదాచారి, బీజేపీ నాయకులు పోసాని శ్రీరాములు, సూర్య ఆంజనేయులు, లోకయ్య, నాగార్జున రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



- గొడవలు, మత్తు పదార్ధాలకు కి దూరంగా ఉండాలి లేకుంటే శిక్ష తప్పదు
- సీఐ ప్రభాకర్ రావు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్28): పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో సీఐ ప్రభాకర్ రావు అధ్యక్షతన విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలని,డ్రగ్స్ తదితర మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని తెలిపారు.అనవసర గొడవలలో దూరి కేసుల పాలవ్వకూడదని విద్యార్థులకు తెలిపారు.ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ.. సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, గొడవలు, నేరాల పట్ల దూరంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థినులు ఎటువంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలని, బైక్ లను ర్యాష్ గా నడపకూడదని, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని, అనవసర కేసులలో ఇరుక్కోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బీసీ భవన్ లో సాంఘిక విప్లవకారులు జ్యోతిబాపూలే వర్ధంతి



అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్28): భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని బి సి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ 1827 వ సంవత్సరం నాటికి దేశంలో మను ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్న పరిస్థితుల్లో కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్నదని, సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదని ఈ దురాగతాన్ని గమనించిన పూలే బాలికలను పాఠశాలకు పంపడం కోసం చాలా ప్రయత్నాలు చేశారనీ కొనియాడారు. మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసినటువంటి విషయాన్ని ఆనాటి సమాజం జీర్ణించుకోలేక పోవడంతో ఊర్లో వాళ్ళందరూ కూడా పూలే తండ్రికి ఫిర్యాదు చేశారు. దాంతో తండ్రి వివాహితుడైన పూలేను ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టడం జరిగిందని పి ఎల్ పి యాదవ్ తెలిపారు. జ్యోతిబాపూలేను రాజ్యాంగ రచయితల్లో ఒకరైనటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ఆదర్శమూర్తిగా గురువుగా పేర్కొని గౌరవించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ జ్యోతి బాపూలే కు వర్ధంతిని నిర్వహిస్తూ మార్కాపురం ప్రాంత బీసీలకు ఎదురవుతున్న అనేక సమస్యల పట్ల బీసీ భవన్ అండగా నిలుస్తుందని, క్రిమిలేయర్ సర్టిఫికెట్ విషయంలో బీసీలు ఎదుర్కొన్న సమస్యల పట్ల తమను సంప్రదిస్తే వారికి అండగా నిలబడి న్యాయం చేస్తామని తెలియజేశారు.బీసీ సంఘం అధ్యక్ష, కోశాధికారులు గోసు వెంకట సుబ్బారావు యాదవ్, చంద్రగిరి పురుషోత్తం మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని శాశ్వత భవనంలో ఏర్పాటు చేయడానికి కృషి చేయవలసిందిగా పత్రిక ముఖంగా మనవి చేశారు.జ్యోతిబాపూలే కు నివాళులర్పించినటువంటి వారిలో మెట్ల చెంచయ్య యాదవ్, సంగా వెంకటయ్య, ఆంకారావు, రాంబాబు ముదిరాజ్, నాగం రామకృష్ణ వెంకటేష్, కే శివ ప్రకాష్ ఉన్నారు.

## మాల సంక్షేమ సహకార ఆర్ధిక సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్28): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్ధిక సంస్థ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకృష్ణ ,ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ పాకనాటి గౌతమ్ రాజ్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్, పెదపూడి విజయ్ కుమార్ కార్యాలయం నందు జనసేన నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ నాయకులు రహంతుల్లా,జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, వీరిశెట్టి శ్రీనివాసులు, రొడ్డా శ్రీనివాసులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి సి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా పూలే వర్ధంతి



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్28): పట్టణంలోని విరంచి హాస్పిటల్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు బండి శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ నివాళులర్పించారు. గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ మాట్లాడుతూఅంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని బోధనబోయిన అరుణ్ యాదవ్ తెలిపారు.గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ 1873 లో ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి పూలే తన భార్య సావిత్రిబాయి ఫులే ను చదివించి భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన ఆదర్శవాది అని బండి శ్రీనివాస్ అన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి గిద్దలూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సుండి రమణ ,శబోలు కాశన్న, పులిచారల రమణ యాదవ్, కలసపటి బలరామయ్య, దాసరి బాలయ్య, కడియాల లక్ష్మీ ,జంగిటి శివ, వెంకటస్వామి ,అబ్బయ్య, తొండమల్ల రాజేష్,బోయపాటి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్28): బడుగులు పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన మహాత్మా జ్యోతి భాపూలే 134వ వర్ధంతి వేడుకలు గురువారం బిసి సంఘం నాయకులు తుంబేటీ వెంకట కాశయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కరెంట్ ఆఫీస్ ఆవరణలో ఉన్న పూలే విగ్రహానికి బిసి లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు కాశయ్య మాట్లాడుతూ విద్య ద్వారానే పేద ల జీవితాలు మార్పు చెందుతారని బావించి కుల వివక్ష ఉన్న కాలం లోనే పూలే తన భార్య కు చదువు నేర్పించి ఆమె ద్వారా పేద ప్రజలకు విద్య వచ్చేలా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏపీ రజక సంఘం నాయకులు పోలిశెట్టి తిరుపతయ్య, పగడాల ప్రసాద్, పోలిశెట్టి కొండయ్య, బిసి ఉద్యోగ సంఘం నాయకులు పి. వెంకటేశ్వర్లు, సురభి వెంకటేశ్వర్లు, మల్లి, తేజ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్28): నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోసమసమాజ స్థాపనకోసం నిరంతరం కృషి చేసిన మహానీయుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సమాజంలో సగభాగమైన మహిళలు అభివద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని ఫూలే నమ్మారని అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించారన్నారు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించారని సావిత్రిబాయిని 1846 -1847లో అహ్మదాబాద్‌లో టీచర్ ట్రైనింగ్‌కు పంపించి ఆమెతోపాటు ఫాతిమా షేక్ అనే ముస్లిం మహిళ కూడా శిక్షణ ఇప్పించడం జరిగింది.కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి. వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ జ్యోతిరావు ఫూలే కు జోహార్లు, భారతదేశ సామాజిక విప్లవోద్యమంలో, సంఘ సంస్కరణోద్యమంలో తన భర్తతో సమానంగా పోరాడిన సాహస వనిత సావిత్రిబాయికి జోహార్లు, పూలే దంపతులకు ఘనంగా నివాళులు అర్పిద్దాం - వారి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్దాం అని నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, నియోజకవర్గ ప్రధాన కారదర్శి డాక్టర్ బట్ట పోతులవెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పండ్ల బ్రహ్మయ్య, అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, ముస్లిం మైనారిటీ పరిరక్షణ సమితి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, గౌరవాధ్యక్షులు వెంకట నరసయ్య, పట్టణ గౌరవాధ్యక్షులు మూఢ మంచుబాలయ్య, బీసీ నాయకులు మూఢమంచు వెంకటేశ్వర్లు, ఆర్ల గోపాలకృష్ణ, బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన తెదేపా నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్28):విజయవాడలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ (మాదిగ) ఉండవల్లి శ్రీదేవి ని మార్కాపురం తెదేపా నాయకులు జాన్ డేవిడ్, నాగార్జున, రాజు, మైకేల్ జక్కరయ్య తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎం సహాయనిధికి రూ. లక్ష విరాళం అందచేసిన ఎస్సివికె నిలయం



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 28): విజయవాడ వరద బాధితులకు అండగా ఉండేందుకు సిఎం సహాయనిధికి పట్టణంలోని ఎస్సీవికె (రీడింగ్ రూమ్) నిలయం తరపున లక్ష రూపాయల చెక్ ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అందచేశారు. గురువారం ఉదయం జవహర్ నగర్ కాలనీ లోని పార్టీ కార్యాలయంలో, ఎమ్మెల్యే కందుల ను కలిసి చెక్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నిలయం ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, ఆర్కేజె నరసింహం, పఠాన్ ఖాన్, యక్కలి రమేష్,టీడీపీ నాయకులు కనిగిరి బాల వెంకట రమణ,తడికమళ్ళ బాలుడు,ఇనుపకోళ్ళ నాగరాజు, మొద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వరద బాధితులకు ఆర్థికంగా చేయూతనిచ్చిన ఎస్సీవికె నిలయం కమిటీని, ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అభినందించారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth

29 శుక్రవారం , నవంబర్ 2024

# ఉన్నత పాఠశాలను ఉద్యానవనం లా మలచిన ఉత్తమ ఉపాధ్యాయులు

- చెన్నారెడ్డి పల్లి పాఠశాల ను ఆహ్లాదకరంగా మార్చిన ఉపాధ్యాయుడు ఒద్దుల రవిశేఖర్ రెడ్డి
- సీతానాగులవరం ప్రాధమిక పాఠశాలలో మొక్కలను నాటి తానే స్వయంగా నీరు పెడుతున్న ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శ్రీనివాస్


ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శ్రీనివాస్


ప్రకృతి ప్రేమికుడు ఉపాధ్యాయులు ఒద్దుల రవిశేఖర్ రెడ్డి

అగ్నిన్యూస్,తర్లుపాడు (నవంబర్28): ఆకుపచ్చ హరితవనం అది చేస్తుంది పుడమిని స్వర్గం అంటూ పర్యావరణం పరిరక్షణకు మొక్కలు పెంపకం కీలకం అని పాఠశాలలో పాఠాలతో విద్యార్థులకు బోధనలతో సరిపెట్టకుండా విద్యార్థులకు మానవాళి భవిష్యత్ కు మార్గదర్శకులుగా మారారు.పాఠశాలలో అటు విధులు నిర్వహిస్తు ఇటు పచ్చదనానికి శ్రీకారం చుడుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు వారే తర్లుపాడు మండలం సీతానాగుల వరం ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శ్రీనివాస్, చెన్నారెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒద్దుల రవిశేఖర్ రెడ్డి.


మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల సీతానాగులవరం

## మొక్కలు నాటి స్ఫూర్తిని చాటిన ఉపాధ్యాయులు మెడబలిమి శ్రీనివాస్....

తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామం లో గల ప్రాధమిక పాఠశాలలో 2021 మర్చి లో ప్రధానోపాధ్యాయులు గా మెడబలిమి శ్రీనివాస్ విధులలో చేరినప్పుడు పాఠశాల చాలా అద్వానంగా ఉండేడి ఆ నాటి నుండి నేటి వరకు పాఠశాల చాలా మార్పు చెంది ఆహ్లాదకర మైన వాతావరణం నేడు నెలకొన్నది, తన సొంత డబ్బు 1,00,000 రూపాయలు వెచ్చించి పాఠశాల కు గేటు, పాఠశాల ఆవరణలో మొక్కలు, తానే స్వయంగా చుట్టూ మొక్కల రక్షణకు చిల్ల చెట్లను కొట్టి కంచగా మలిచారు.అంతే కాకుండా మొక్కల పరిరక్షణ కూడా తానే దగ్గర ఉండి నీరు పట్టడం సంరక్షించడం కూడా తానే బాధ్యతగా నిర్వహిస్తున్నారు. సెలవు దినాలలో కూడా పాఠశాలకు వచ్చి మొక్కలకు నీరు పెట్టడం, పాఠశాల శుభ్రం చేయటం చేస్తూ వస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక క్లాస్ లు పెడుతూ చదువుతో పాటు ఆట పాటలు, ప్రత్యేక నృత్యాలు నేర్పిస్తూ దేశభక్తిని విద్యార్థుల గుండెల్లో నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కోసం సహజసిద్ధమైన కూరగాయలను పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.


పాఠశాలలో వంట కొరకు కూరగాయలను పండిస్తున్న దృశ్యం

## పుట్టినరోజు గుర్తుండి పోయేలా చేస్తున్న ఉపాధ్యాయుడు ఒద్దుల రవిశేఖర్ రెడ్డి..,

పుట్టిన రోజు ఎన్నో నిర్ణయాలు తీసుకుంటారు.వాటి అమలులో విఫలం అవుతుంటారు.ఇది అంతా మామూలే!కానీ ఆ రోజు మొక్కలు నాటితే ఎలా ఉంటుంది,కానీ ఎక్కడ నాటాలి ? నాటగానే సరిపోదు వాటిని సంరక్షించాలి, పెంచాలి. అప్పుడే కదా ఫలితం.తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుడు రవిశేఖర్ రెడ్డి విన్నూత్నంగా పిల్లలందరికీ వారి పుట్టిన రోజు నాడు మొక్కలు నాటమని చెప్పారు . వారి పుట్టినరోజు లు ఒక నోట్స్ లో వ్రాసుకొని ముందుగానే వారికి గుర్తు చేసి వారి పుట్టినరోజు మొక్కలు తెచ్చేలా ఏర్పాటు చేసి మొక్కలను ప్రార్ధనా సమావేశంలో ప్రధానోపాధ్యాయులకు ఇస్తూ పిల్లలకు ఫొటోస్ తీయడం,పిల్లలందరితో జన్మదిన శుభాకాంక్షలు చెప్పించడం మొక్కలు నాటేటప్పుడు వారి తరగతి మిత్రులతో శుభాకాంక్షలు చెప్పిస్తూ ఫొటోస్,వీడియో తీసి వారి తల్లి దండ్రులకు పంపడం చేయడం వలన విద్యార్థులందరు మొక్కలు పాఠశాల కు బహుకరిస్తున్నారు. తరువాత వాటి సంరక్షణ, పెంపకం బాధ్యత లు తరగతుల వారీగా సిమెంట్ తో కట్టిన పెట్టెల్లో విద్యార్థులే చూసుకుంటూ ఉంటారు. ఇంతకు ముందు చాకొలేట్స్ , స్వీట్స్ పంచే విధానం అందరు మానుకున్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాస రావు  ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాగుతోంది.అని ఉపాధ్యాయుడు రవిశేఖర్ రెడ్డి తెలిపారు.ఇలా మనం ప్రతి పుట్టిన రోజు ఒక మొక్క నాటినా ఈ ప్రపంచానికి ఎంతో మేలు చేసిన వారిమవుతాము.ఓ కల కంటే తప్పు లేదను కుంటా! ప్రపంచంలో ప్రతి ఏటా ఇలా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటినా  ఏటా 800 కోట్ల మొక్కలు నాటవచ్చు.అప్పుడు ఈ భూమి మీద నీటి కరువు ,గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ఉండవేమో!ప్రతిఒక్కరు తమ పుట్టినరోజు కు గుర్తుగా ఈ భూమికి  బహుమతిగా ఒక మొక్క నాటాలని, భూమికి మనం చూపించాల్సిన కృతజ్ఞత మొక్కలు నాటి పెంచటం కన్నా మరేముంటుంది అని ప్రకృతి ప్రేమికుడు ప్రతి ఒక్కరు మొక్కను నాటి దానిని పరిరక్షించాలని కోరుతున్నారు.


విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న ఉపాధ్యాయులు ఓ రవిశేఖర్ రెడ్డి






విద్యార్థి జన్మదినం సందర్భంగా మొక్క నాటిస్తున్న ఉపాధ్యాయులు

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)